# ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు..



150 పడకల ఆసుపత్రికి భూమిపూజ చేస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న హరీష్‌రావు

**అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**
**ఆరడుగుల బుల్లెట్ హరీష్‌రావు హాజరు**
**కారుకు ఓటు వేయాలి తిరిగి సర్కారును అధికారంలోకి తీసుకురావాలి**

**నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 04 ప్రభాతవార్త :** అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలబెట్టామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. బుధవారం మక్తల్‌లో రూ. 34 కోట్లతో 150 పడకల ఆసుపత్రి అగ్నిమాపక కేంద్రం ప్రారంభం, రూ. 156 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూ. 72 లక్షలతో మార్కెట్ కమిటి కార్యాలయం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభించి హరీష్‌రావు మక్తల్‌లోని పంపుహౌస్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలలో ముందుకు పోతున్నదని తెలిపారు. మక్తల్‌లో రూ 34 కోట్లతో 150 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం వైద్యసేవలు ప్రతి ఒక్కరికి అందేలా దవాఖానాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం కాపాడుతున్నట్లు తెలిపారు. మక్తల్‌ను ఆకుపచ్చ మక్తల్‌గా మార్చినట్లు తెలిపారు. ఆనాడు తాగ దానికే నీరులేని పరిస్థితి కాగా నేడు 2 లక్షల ఎరాలకు సాగు నీరు అందించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతుభీమా, రైతుబంధు 24 గంటల ఉచిత విద్యుత్ పథకాలు రైతులకు ఆదర్శంగా నిలిచాయన్నా రు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ఇటీవల రైతులకు రుణ మాఫీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్, బిజెపి మాటలకు ఎవరు కూడా నమ్మకండి అని పక్కనే ఉన్న రాష్ట్రాలలో పరిపాలన ఎలా ఉందో అందరు ఒకసారి తెలుసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు, ప్రజలకు ఎలాంటి కష్టం లేకుండా ఇంటి వద్దకే వచ్చే సంక్షేమ పథకాలు అమలు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో నారాయణపేట జిల్లా అయ్యిందని ఈప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, కళ్యాణలక్ష్మి, రైతుభీమా, రైతుబంధు, 24 గంటల కరెంటు, రైతు రుణమాఫీ తదితర పథకాలతో పాటు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగు నీరు అందించినట్లు తెలిపారు. నారాయణపేట జిల్లాకు మెడికల్ కాలేజీ వచ్చింది, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటున్నామన్నారు. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్‌రావు, కెటిఆర్ ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. మక్తల్‌కు 3 మున్సిపాలిటీలు వచ్చాయని ప్రతి గడప గడపకు పథకాలు అమలు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాల కొరకు అహర్నిశలు 24 గంటలు నియోజకవర్గంలోనే ఉండి రాత్రి, పగలు తేడా లేకుండా అభివృద్ధికి పాటుపడుతున్నామని అన్నారు. హరీష్‌రావు గతంలో ఈ నియోజకవర్గంలో పర్యటించి గెలుపునకు దోహదపడ్డారని నేడు కూడా ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో మా గెలుపుకు వారు మరోసారి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో నారాయణపేట జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం బిసిబంధు కింద లక్ష రూపాయల చెక్కును, దళితబంధు, మైనార్టీలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి గొల్ల కురుమలు గొర్రె పిల్లను కానుకగా అందజేశారు. కార్యక్రమంలో చిట్టెం సుచరితరెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, గిడ్డంగుల ఛైర్మన్ రజని సాయిచంద్, జడ్పీ ఛైర్మన్ వనజ ఆంజనేయులు, నిజాంపాషా,ఏ మహిపాల్ రెడ్డి శ్రీనివాస్‌గుప్తా, శ్రీధర్‌గౌడ్, జడ్పీటిసిలు, ఎంపిపిలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



కురుమ సంఘం ఆధ్వర్యంలో హరీష్‌రావును సన్మానిస్తున్న దృశ్యం



కార్యక్రమానికి హాజరైన ప్రజలు

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

### తమను రాజకీయంగా ఎదుర్కోలేకనే

# ఇలాంటి ప్రచారానికి తెగబడుతున్నారు..

**కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత**



మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత

**గద్వాల ప్రతినిధి, అక్టోబరు 04 ప్రభాతవార్త :** సోషల్ మీడియాలో వచ్చిన నిరాధారమైన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల తాలూకా కో ఆర్డినేటర్, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యలపై మంగళవారం సాయంత్రం వాట్సాప్ గ్రూపుల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఆడియో పెట్టడం జరిగిందని దాని సారాంశం ఏమంటే నేను కాంగ్రెస్ పార్టీ టికెట్‌కోసం డబ్బులు ఇచ్చానని దగ్గరుండి చూసినట్లు ప్రచారం చేస్తూ నా రాజకీయానికి మచ్చ తెచ్చే విధంగా ఉందని, అదేవిధంగా మా పార్టీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డిని, వీరుబాబుని, రాజీవ్‌రెడ్డిని హీనంగా సంబోధించి ఇలా కాంగ్రెస్ పార్టీని అబాసుపాలు చేసి రాజకీయ లబ్ది పొందేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని సరిత అన్నారు. వీరిపై విడియో ఆధారంగా విచారించి వీరిపై, వీరిని నడిపిస్తున్న అదృశ్య శక్తులు ఎవరు ఉన్నారో వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుని మా కాంగ్రెస్ పార్టీకి న్యాయం చేయాలని ఎస్పీ అందుబాటులో లేని కారణంగా ఏఎస్పీకి, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత మీడియాతో మాట్లాడుతూ తాను గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడాన్ని తట్టుకోలేక కొందరు కావాలనే ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తూ తమను కించపరుస్తున్నారని, ఇదంతా చేస్తున్న వారు ఎవరైనా సరే తనను ప్రజాక్షేత్రంలో ఎదుర్కోవాలని, ఇకపై ఇలాంటి ప్రచారాలను ఆపకపోతే తామెంతవరకైనా వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. వైరల్ అయిన వీడియో విషయంపై తమ పిఎ ప్రస్తావన తెచ్చారని వారు ఎవరు ఇలాంటి చర్యలు పాల్పడరని ఒకవేళ అందులో మావాళ్లు ఉన్నా ఇతరులు ఎవరు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

## తుది జాబితాలో తప్పులు ఉండొద్దు..!

**ఉమ్మడి జిల్లా ఎన్నికల పరిశీలకురాలు భారతి లక్పతి నాయక్**



సమావేశంలో మాట్లాడుతున్న భారతి లక్పతినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 04 ప్రభాతవార్త :** తుది ఓటరు జాబితాలో ఎలాంటి తప్పుడు ఉండకూడదని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ స్పెషల్ సెక్రెటరీ భారతి లక్పతి నాయక్ అన్నారు. బుధవారం ఆమె మహబూబ్‌నగర్‌లో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు చెందిన ఈఆర్‌లు, ఏఈఆర్‌ఓలతో సమావేశమై ముసాయిదా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, వాటి పరిష్కారం, తుది ఓటరు జాబితా ప్రచురణకు సిద్ధం చేసిన వివరాలను ఆయామండలాల వారిగా పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తుదిఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు ఉండకూడదని, పూర్తి పారదర్శకంగా ఉండాలన్నారు. తుది జాబితాలో దివ్యాంగ ఓటర్లు, సీనియర్ సిటిజన్లు, ప్రముఖుల పేరుల వచ్చింది లేనిది చూసుకోవాలని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో తప్పొప్పులు సరిచేసిన తర్వాత, అభ్యంతరాలను పరిష్కరించిన మీదట ఓటరు జాబితాలో ఉన్న వారందరూ తుది జాబితాలో వచ్చేలా చూసుకోవాలని చెప్పారు. ఎన్నికల సందర్భంగా నేరం చేసిన వారి పేర్లను ఓటరు జాబితా నుండి తొలగించాల్సిన అవసరం ఉందని అన్నారు. చనిపోయిన ఓటర్ల పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల పేర్లను తొలగించాలని, వీటన్నింటి తర్వాతే తుది ఓటరు జాబితాను ప్రచురించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మండలాల వారిగా ఓటరు జాబితాపై వచ్చిన ఫిర్యాదులను విచారించారా? అన్ని అభ్యంతరాలు పరిష్కరించారా? ఓటరు జాబితాలో దివ్యాంగ ఓటర్లు, సీనియర్ సిటిజన్లు, ప్రముఖుల పేర్లు చూసుకోవాలని, ఓటరు జాబితాపై సంఖ్యాపరమైన విశ్లేషణతో పాటు, తుది ఓటరు జాబితాను పిడిఎఫ్‌లో తయారు చేసింది లేనిది తెలుసుకున్నారు. నిర్దేశించిన అన్ని కార్యాలయాలలో తుది ఓటరు జాబితాను బుధవారమే ప్రచురించాలని, అంతేకాక ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా ఫొటో గుర్తింపు కార్డుల ప్రింటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలు తిరిగి పరిశీలించింది లేనిది ఏఈ ఆర్‌ఓలను అడిగారు. మహబూబ్‌నగర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, నారాయణపేట ఆర్డీఓ రామచందర్, మహబూబ్‌నగర్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ నటరాజ్, నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఏఈఆర్‌ఓలు సమావేశానికి హాజరయ్యారు.

## పేద ప్రజల బాంధవుడు సీఎం కేసీఆర్...

**నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**



బతుకమ్మ చీరలు అందిస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, అక్టోబర్ 04 ప్రభాతవార్త:**పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజల బాంధవుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని, తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల రైతుల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం పదేళ్ల ప్రజా ప్రస్థాన పాదయాత్రలో భాగంగా బిజినపల్లి మండలంలోని వెల్గొండ, కల్వకుంట్ల తాండ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెలే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభివృద్ధికి ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేశారని, 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ ఆసరా పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి, కేసీఆర్ కిట్ లాంటి ఎన్నో సంక్షేమాలను అందించిన ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వమని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో రైతులకు చేయనటువంటి అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రం అందించిందన్నారు. కల్వకుంట్ల తాండలో 37 మందికి 58లక్షల ఆసరా ఫించన్లు, రూ.35లక్షలతో సీసీ రోడ్లు, రూ.1కోటి 20లక్షలతో మెయిన్ రోడ్డు నుంచి తండా వరకు బీటీ రోడ్డు, 5 మంది రైతులకు రూ.25లక్షల ప్రమద భీమా, 13 మందికి రూ.13లక్షల కళ్యాణలక్ష్మి చెక్కులు,ప్రభుత్వం అందజేసిన సబ్సిడీతో తండా చుట్టు 100 కోళ్ల ఫారాలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. రూ.3కోట్ల 20లక్షల నిధులతో వెల్గొండ నుంచి వట్టెం వరకు బీటీ రోడ్డు, వెల్గొండ టూ బాజీపూర్ వరకు రూ.3కోట్ల 80లోలతో బీటీ రోడ్లతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.ఎంజెఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టానని, నియోజకవర్గ వ్యాప్తంగా 12వేల మందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించానన్నారు. పేద ప్రజల కడుపు నింపేందుకు కేవలం రూ.5లకే మర్రన్న క్యాంటీన్‌ను ప్రారంభించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల భవనాల నిర్మాణాలను చేపట్టామని, వికలాంగులకు కృత్రిమ అవయవాలు, పేద ఆడబిడ్డలకు సామూహిక వివాహాలు, యువకులకు ఆటల పోటీలు నిర్వహించారు. పాదయాత్రలో మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలకు బతుకమ్మ చీరలను అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి పలువురు నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యేపార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి భైకాని శ్రీనివాస్‌యాదవ్, ప్రజా ప్రతినిధులు, గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..

**దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణలో జీతభత్యాలు**
**ఐఆర్‌పై ప్రభుత్వం పున: సమీక్షిస్తుంది**
**పెండింగ్ డిఎలు, ఈహెచ్‌ఎస్ అమలయ్యేలా చూస్తాం**
**పాత పింఛన్ విధానాన్ని అమలు చేసేందుకు సీఎం కెసిఆర్ కృషి చేస్తారు**
**టీఎన్‌జిఓ నాయకులతో మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 04 ప్రభాతవార్త :** తెలంగాణలో ఉన్నది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఉద్యోగులంటే సీఎం కెసిఆర్‌కు అమితమైన ప్రేమాభిమానాలు ఉన్నాయని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తెలంగాణలో అభివృద్ధి సంక్షేమం విజయవంతంగా ముందుకు సాగుతున్నాయంటే అందుకు ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని మంత్రి పేర్కొన్నారు. బుధవారం టిఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడు మామిండ్ల రాజేందర్ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్‌ను మహబూబ్‌నగర్‌లో కలిసి ఐఆర్‌పై పునరాలోచన చేయాలని, పెండింగ్ డిఎలు త్వరగా ఇచ్చేలా చూడాలని, ఈహెచ్‌ఎస్ పథకాన్ని అమలు చేయాలని ఈ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి వారితో మాట్లాడుతూ దేశంలో, ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వని స్థాయిలో తెలంగాణలో జీతభత్యాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని తెలిపారు. ప్రస్తుతం ఇచ్చిన ఐఆర్‌ను సవరించి మరింత మంచిగా చేద్దామని అన్నారు. రాబోయే పిఆర్సీలోను అత్యధిక వేతనాలు వస్తాయని భరోసానిచ్చారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వేతనాలు పెంచింది, పిఆర్‌సి ఇచ్చింది దేశంలో ఒక తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని మంత్రి వెల్లడించారు. ఐఆర్ తక్కువగా వచ్చిందని అపోహ వద్దని ఖచ్చితంగా వారికి మెరుగైన ఐఆర్ వచ్చేలా చూస్తామని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కూడా ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నందున ఉద్యోగులు సహకరించాలని మంత్రి కోరారు. కాంగ్రెస్, బిజెపి వల్లే సిపిఎస్ వచ్చిందని ఒకరు బిల్ ప్రవేశపెడితే మరొకరు ప్రతిపాదించారని అన్నారు. పాత పింఛన్ విధానం తిరిగి తీసుకువచ్చేందుకు కెసిఆర్ కృషి చేస్తారని, తిరిగి ఏర్పడే కేంద్ర ప్రభుత్వం కెసిఆర్ కీలక పాత్ర పోషించి పాత పింఛన్ విధానం అమలయ్యేలా చూస్తారని అన్నారు. తెలంగాణ ఉద్యోగుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఎల్లప్పుడు కట్టుబడి ఉన్నారని ఈ సందర్భంగా మంత్రి స్పష్ట చేశారు. టీఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడు మామిండ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేశాయ్ నందకిశోర్ పాల్గొన్నారు.

## ఎంపిఓ దారుణ హత్య..

**మారణయుధాలతో హత మార్చిన దుండగులు**
**భూ తగాదాలతో దాయాదులే దారుణానికి ఒడికట్టారని అనుమానాలు**



హత్యకు గురైన బద్రీనాథ్ నాయక్

**వనపర్తి క్రైం,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో పట్టపగలే ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది.పూర్తి వివరాలలోకి...వనపర్తి పట్టణం రాజ పేట తండాకు చెందిన బద్రీనాథ్ నాయక్ (50) అనే వ్యక్తి వీపనగండ్ల మండలంలో ఎంపిఓగా విధులు నిర్వహిస్తున్నారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో పని చూసుకొని తిరుగు ప్రయాణంలో కాపుకాచుకొని ఉన్న ముగ్గురు వ్యక్తులు ఒక్కసారిగా అతనిపై మారణయుధాలతో దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందాడు,భూ తగాదాల వలనే దాయాదులు ఈ దారుణానికి ఒడి కట్టారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మృతునికి భార్య అనురాధ,ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.ఆ ముగ్గురు కూతుళ్ళ ఎంబీబీఎస్ చదువుతున్నారు.హత్యకు సంబంధించిన సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## పనిచేసే వారికి పట్టం కట్టండి..

**జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



క్రీడా కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**మిడ్జిల్,అక్టోబరు 04 ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ ప్రభుత్వం పనితీరు గత ప్రభుత్వాల పనితీరును చూ సి ప్రజలు రాబో యే ఎన్నికల్లో ఎ వరికి పట్టం క ట్టాలో ప్రజలే ఆలోచించుకోవా లని జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా.సి. లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం క్రీడల కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మండల పరిధిలోని అన్ని గ్రామాలకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయలేనటువంటి ఎన్నోమంచి పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోకపోతే నష్టపోయేది ప్రజలే అన్నారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మిడ్జిల్ మండల కేంద్రంలో దాదాపు 6కోట్ల అండర్ డ్రైనేజీ సిసి రోడ్ల పనులు చేపట్టిందన్నారు. నాకు ఓటు వేయమని అడగను మీరు ఎవరికి ఓటు వేయాలో తేల్చుకోండి అన్నారు. సీఎం కెసిఆర్ రైతుబంధు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుభీమా వంటి ఎన్నో పథకాలను అన్ని పార్టీలకు చెందిన వారికి అందజేస్తున్నారన్నారు. జడ్చర్లలో సెర్చ్‌లు ఏర్పడిన తర్వాత జడ్చర్ల మిని సిటీల తయారైందన్నారు. గత ప్రభుత్వాలు 75 ఏళ్లుగా పాలించిన ఎటువంటి – మిగతా2లో..

## ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు..!

**- మండలంలో బతుకమ్మ చీరలు,కళ్యాణలక్ష్మి, బీసీబంధు చెక్కుల పంపిణీ:ఎమ్మెల్యేజైపాల్‌యాదవ్**



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**వెల్దండ,అక్టోబర్ 04 ప్రభాతవార్త:**సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందడంతో పాటు సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలతో కలిసి దసరా కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలు,కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, బీసీ బంధు చెక్కులతో పాటు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాలు, మతాలకు సౌకర్యాలు కల్పించి రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపారన్నారు. కేసీఆర్ మాట ఇస్తే ఖచ్చితంగా అమలు చేసి చూపిస్తారని,తెలంగాణ పథకాలంలో దేశంలోని ఏ రాష్ట్రంలో అమలులో లేవన్నారు. తెలంగాణ ఏర్పడక పోతే సంక్షేమం జరిగేదా, అభివృద్ధి ఫలాలు దక్కేవా అని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు హైకమాండ్ ఢిల్లీలోఉంటే బీఆర్‌ఎస్‌కు హైకమాండ్ ప్రజలేనని చెప్పారు. మండలంలో 12వేల మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు, 57 మందికి కళ్యాణలక్ష్మి, 32 గ్రామ పంచాయతీలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్, బీసీ బంధు ఇవ్వనున్నట్లు తెలిపారు. గీత కార్మికుల భవన నిర్మాణానికి సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి కొరిక మేరకు రూ.5లక్షల నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. యువతను క్రీడల్లో ప్రొత్సాహించేందుకు ప్రతి గ్రామ పంచాయతీ ఆవరణలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారని, యువతకు క్రీడా స్పోర్ట్స్‌కిట్ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, మాజీ ఎంపీపీ జయప్రకాష్, ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్, గుత్తివెంకటయ్య, సర్పంచ్ దార్లకుమార్, రామచంద్రారెడ్డి,వెంకటేశ్వర్‌రావు, వెంకటమ్మ, అంజ్యానాయక్,శ్రీను నాయక్, నాయకులు క్యాసారపు వెంకటయ్య, భయ్య మల్లయ్య,వెంకటేష్, తిర్మల్‌రావు తదితరులు ఉన్నారు.

## పాలమూరులోని ప్రతి గుంట భూమికి సాగునీరు..!

**మరో కోనసీమగా మారనున్న పాలమూరు జిల్లా**
**కొత్తకోటలో పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మంత్రి.తన్నీరు హరీష్ రావ్**
**పాలమూరు రంగారెడ్డి కెనాల్ పూర్తి అయితే మరో 60 వేల ఎకరాలకు సాగునీరు :ఎమ్మెల్యే ఆల**



మాట్లాడుతున్న మంత్రి హరీష్ రావు



హాజరైన జనం

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 5,ప్రభాతవార్త :** రాబోయే రోజుల్లో పాలమూరు జిల్లా మరో కోనసీమ కాబోతుందని రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.బుధవారం పాలమూరు జిల్లా పర్యటనలో భాగంగా ఉదయం కొస్గి,మక్తల్ పర్యటించి సాయంత్రం వనపర్తి జిల్లా కొత్తకోట లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు,శంఖుస్థాపన చేశారు.మధనపూర్ లో 136 డబుల్ బెడ్ రూం ఇళ్లను దేవరకద్ర శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర రెడ్డి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు.డబుల్ బెడ్ రూం ఇళ్ళ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలుకగా ప్రజలు డప్పు వాయాద్యాలు,మేళతాళాలతో స్వాగతం పలుకగా మంత్రి హరీష్ రావు నర్సింహ,అనంతమ్మ దంపతుల ఇంటికి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు.

అనంతరం కొత్తకోటలో దేవరకద్రకు సంబంధించిన 100 పడకల ఆసుపత్రి,కొత్తకోటలో 30 పడకల ఆసుప్రతి,కొత్తకోట మున్సిపాలిటీలో 12 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు.అనంతరం బహిరంగ సభలో మంత్రి ప్రసంగించారు.గడిచిన తొమ్మిదేళ్లుగా కృష్ణ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి కృష్ణ నది నికర జలాల వాట పంచమని కేంద్ర ప్రభుత్వానికి డిమాండు చేయగా ఎట్టకేలకు ఈ రోజు కేంద్ర కేబినేట్ ద్వారా కృష్ణ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ఇప్పటికే కృష్ణా నదిపై ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నామని ఇక పాలమూరు రంగారెడ్డికి నికర జలాలు వస్తాయని అప్పుడు ఉమ్మడి పాలమూరు లోని ప్రతి గుంట భూమికి సాగునీరు వచ్చి మరో కోనసీమగా మారబోతుందన్నారు.సంవత్సరం లోపల పాలమూరు రంగారెడ్డికి కెనాల్ ఏర్పాటు చేసి ప్రతి గుంటకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక అమలు చేస్తున్న పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.6న ఏళ్ల లో చేయలేని అభివృద్ధిని 9 సంవత్సరాల్లో చేసి చూపించమని అన్నారు.వైద్య రంగాన్ని బలోపేతం చేయడం వల్ల నేడు పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లకుండా ప్రభుత్వం ఆసుపత్రి లోనే అన్నిరకాల వైద్యం చేయించుకుంటున్నారు అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ దేవరకద్రకు 100పడకల ఆసుపత్రి,కొత్తకోటకు 30 పడకల ఆసుపత్రికి నేడు శంఖుస్థాపనలు చేయడమే కాకుండా దేవరకద్రకు డయాలసిస్ సెంటర్ మంజూరు అయ్యిందని తెలిపారు.మసనపూర్ లో 136 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రం – మిగతా2లో..

## మన ఊరు మనబడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్**



హైస్కూల్‌ను సందర్శిస్తున్న అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

**గద్వాల ప్రతినిధి,అక్టోబరు 04 ప్రభాతవార్త :** మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా నిర్మిస్తున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల మండలం వీరాపురం ప్రాథమిక పాఠశాల, ఇటిక్యాల మండలం ధర్మవరం జడ్పీ హైస్కూల్‌ను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా వంటగదులు పరిశీలించి భోజనం నాణ్యతను తెలుసుకున్నారు. ఈనెల 6న ప్రారంభించే అల్పాహార కార్యక్రమాన్ని గద్వాల మండలం వీరాపు రం, ఇటిక్యాల మండలం ధర్మవరం జడ్పీ హైస్కూల్‌లో ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. అల్పాహార కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈఓ సిరాజుద్దీన్, ఎంపిడిఓ రాఘవ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు అబద్దాల కోరు..

**నీ పక్కన ఉన్న వ్యక్తిని ఎమ్మెల్యే చేసింది కాంగ్రెస్ పార్టీ తెలియదా నీకు**



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**మక్తల్,అక్టోబరు 04 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గానికి విచ్చేసిన ఆరోగ్యశాఖ మంత్రి టి. హరీష్‌రావు మతిస్థిమితం లేకుండా మాట్లాడి ప్రజలను మోసం చేశారని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు తీవ్రంగా ఖండించారు. హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందన్నారు కదా, మీ వెనకున్న వ్యక్తిని ఎమ్మెల్యేగా చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా ఆ విషయం మరిచిపోయి మీరు ఎలా మాట్లాడుతారు సంగంబండకు నీళ్ల తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ భూత్పూర్ రిజర్వాయర్ కట్టింది, కాంగ్రెస్ పార్టీ జూరాల నుండి కోయిల్‌సాగర్ వరకు ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్ల ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా కాలువలు తీసుకువచ్చి కాల్వల ద్వారా నీళ్ల ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. 2018 ఎన్నికల ముందు ఆత్మకూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా మారుస్తామని మీరు చెప్పారు కదా ఏమైంది హరీష్‌రావు ఏ మొహం పెట్టుకుని మళ్లీ ఈ గడ్డమీదికి వచ్చారని తులసిరాజు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో ప్రకాష్‌రెడ్డి, గడ్డం శ్రీకాంత్, మహ్మద్ హారీఫ్, వంశి, దేవరపల్లి సతీష్ యాదవ్, జానకి రాములు, నర్సింలు, భరత్, రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా రతంగ్‌పాండురెడ్డి జన్మదిన వేడుకలు..



జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

**కోయిల్‌కొండ,అక్టోబరు 04 ప్రభాతవార్త :** బిజెపి నియోజకవర్గ ఇంఛార్జి రతంగ్‌పాండురెడ్డి జన్మదిన వేడుకలను మండల బిజెపి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి నేతృత్వంలో మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. చౌరస్తా ప్రాంతంలో భారీ కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. స్థానిక ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు మధు సూదన్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలో రతంగుపాండురెడ్డి నాయకత్వంలో బిజెపి పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందన్నారు. రాబోయే రోజులలో నారాయణపేట నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా రతంగుపాండురెడ్డి ఎన్నికల బరిలో నిలువనున్నారన్నారు. అనంతరం ఆది ఆంజనేయస్వామి దేవాలయంలో రతంగ్‌పాండురెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల బిజెపినాయకులు పారుపల్లి రాములుగౌడ్, బి.శ్రీధర్, టి.వేణుగోపాల్, ఆనంద్‌రెడ్డి, బిజెపి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు గోవింద్‌నాయక్, మల్లారెడ్డి, రాములు, గార్లపాడు యాదిరెడ్డి, మోహన్, వెంకట్‌నాయక్, చరణ్, శ్రీకాంత్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ;ఎంపిపి



గొర్రెలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కోయిల్‌కొండ,అక్టోబరు 04 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని కురుమ యాదవుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని ఎంపిపి శశికళ భీంరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని కనాయపల్లి గ్రామంలో యాదవ సోదరులకు ప్రభుత్వం నుంచి వచ్చిన గొర్రెలను ఎంపిపి శశికళ భీంరెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఆదుకోవడం జరిగిందన్నారు. యాదవులు ఆర్థికంగా ఎదిగేందుకు గొర్రెల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. యాదవులు గొర్రెలతో జీవనోపాధి పొందుతూ ఆర్థికంగా బలపడాలన్నారు. కార్యక్రమంలో మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రైతుకమిటి శ్రీనివాస్‌రెడ్డి, మండల వైస్ ఎంపిపి బి.కృష్ణ, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, కానాయపల్లి గ్రామ సర్పంచ్ సత్యమ్మ నాగన్న, ఉపసర్పంచ్ వెంకటేష్, మండల పశు వైద్యాధికారి డా. రేవంత్, పంచాయతీ కార్యదర్శి అర్చన, అభంగపట్నం పశువైద్యాధికారి డా. జయప్రద, రైతులు రాజు, రాజప్ప, కృష్ణయ్య పాల్గొన్నారు.

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

**ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారు**

**నిరంతరంగా బిజెపి, టిఆర్ఎస్‌ను వీడి పార్టీలో చేరుతున్నారు**

**మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 04 ప్రభాతవార్త :** వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, ప్రజలంతా కాంగ్రెస్‌వైపే చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో హన్వాడ మండలానికి చెందిన సుమారు 100 మందికి పైగా టిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి మధుసూదన్‌రెడ్డి వారందరిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటే అన్నారు. ఇటీవల జరిగిన మోడీ సభలను ఆర్గనైజ్ చేసింది టిఆర్ఎస్ నేతలే అని ఆరోపించారు. నువ్వు తిట్టు నేను ఏడుస్తా అన్న చందంగా ఇరు పార్టీల తీరు ఉందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాకుండా చేయాలనే కుట్రతోనే బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు పని చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎవరితోనూ పొత్తులు లేవన్నారు. మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఒబేదుల్లా కొత్వాల్, ఎన్‌పి వెంకటేష్, సంజీవ్ ముదిరాజ్, ఎస్‌ఎ వినోద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల బిక్షాటన..

**తెలంగాణ ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు లక్ష్మిదేవి**



బిక్షాటన చేస్తున్న ఆశా కార్యకర్తలు

**చిన్నంబావి,అక్టోబరు04 ప్రభాతవార్త :** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని, జాబ్ చార్ట్ లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నారని, వారికి చెల్లిస్తున్న పారితోషికాలను 18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షులు లక్ష్మిదేవి ఆధ్వర్యంలో చిన్నంబావి మండల కేంద్రంలో 10వ రోజు సమ్మెలో భాగంగా బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం పదవరోజు నిరవధిక సమ్మెలో భాగంగా మండల అధ్యక్షురాలు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాన్ని 18వేలకు పెంచాలని, అలాగే ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఆశాలు కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించి, వారికి హెల్త్ కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదులక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలలో తమ సేవలకు సంబంధించి పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, జాబ్‌చాట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వాణి, రాధా కురువమ్మ, మాధవి, ఈశ్వరమ్మ వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొప్ప కవయిత్రి మొల్లమాంబ..!

**ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ గ్రీన్ బెల్టులో మొల్లమాంబ విగ్రహావిష్కరణ**



కవయిత్రి మల్లమాండ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 04 ప్రభాతవార్త :** రామాయణాన్ని అర్థమయ్యే భాషలో రాసిన గొప్ప కవయిత్రి మొల్లమాంబ అన్ని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్టు వద్ద ఏర్పాటు చేసిన కవయిత్రి మల్లమాండ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కవయిత్రి మొల్లమాంబకు సరైన గౌరవం ఇవ్వని కారణంగా ఆమె చరిత్ర బయటికి రాలేదని అన్నారు. ప్రజలందరికి రామాయణాన్ని అర్థమయ్యే భాషలో ఆమె రచించారని,రాముడు అంటే ఎలా ఉండాలి? సీత ఎలా ఉంటుందో, లవకుశలు ఎలా ఉండేవారో, రామరాజ్యం అంటే ఎలా ఉంటుందో కళ్లకు కట్టినట్లు తన రచనల ద్వారా ఆమె చెప్పారని తెలిపారు. అలాంటి మహా కవయిత్రికి గతంలో సరైన గౌరవం దక్కలేదని, పాఠ్యాంశంలో కూడా ఆమె చరిత్రను పొందుపరచలేదన్నారు. కవయిత్రి మొల్లమాంబను ఆదర్శంగా తీసుకుని ఎదగాలన్నారు. మహబూబ్‌నగర్ పద్మావతి కాలనీ గ్రీన్ బెల్టులో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడంలో ఉద్దేశం వారి స్ఫూర్తితో గొప్పగా ఎదిగేందుకు ఏర్పాటు చేస్తున్నవని తెలిపారు. అల్యూమినియం పాత్రల్లో తింటే క్యాన్సర్ లాంటి ప్రమాదకర వ్యాధులు వస్తాయని తెలిపారు. కనుమరుగైపోతున్న కులాలను, కులవృత్తులను కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో 200 కోట్ల రూపాయల విలువ చేసే భూములను ఆత్మగౌరవ భవనాలకు కేటాయించిందని, అంతేకాక ఒక్కో ఆత్మగౌరవ భవనానికి మూడు కోట్ల రూపాయలను కేటాయించినట్లు వెల్లడించారు. హన్వాడలో సత్యమ్మ అనే కుమ్మరి మహిళకు విలువైన భూమిని కుండలు చేసుకునేందుకు ఇచ్చామని, అదేవిధంగా బోయపల్లిలో కుమ్మరులకు స్థలం ఇచ్చి అడిగిన వెంటనే బోరు వేయించామని, అంతేకాక బిసి రుణాలను కూడా కుమ్మరులకు అడిగినన్ని ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి అనారోగ్యంతో బాధపడుతున్న శివ అనే కుమ్మరి వ్యక్తికి లక్ష రూపాయలు విలువ చేసే ఎల్‌ఓసిని అందజేశారు ఈ సందర్భంగా మంత్రి కమ్మరి శాలివాహన సంఘం కమ్యూనిటి హాలు నిర్మాణానికి 2000ల గజాల స్థలము, 20 లక్షల రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జస్వంత్‌రావు, బిసి సమాజ్ వ్యవస్థాపకులు సూర్యారావు,జిల్లా అధ్యక్షులు బుగ్గన్న, రామచందర్, ముడా ఛైర్మన్ గంజివెంకన్న, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింలు, కౌన్సిలర్ రవికిషన్‌రెడ్డి, ఎంబిసి కులాల నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శేఖరాచారి, సగర సంఘం నాయకులు చందుసాగర్ తదితరులు ఉన్నారు.

# క్రీడారంగానికి పెద్దపీట వేసింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..

**క్రీడలకు పుట్టినిల్లు గద్వాల.. యువతకు కెసిఆర్ క్రీడాకిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



క్రీడాకారులకు కిట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే



క్రీడాకారులతో ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,అక్టోబరు 04 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు కెసిఆర్ క్రీడాకిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసులు హాజరయ్యారు. ఎమ్మెల్యే,అదనపు కలెక్టర్, ఛైర్మన్ చేతుల మీదుగా యువతకు క్రీడాకారులకు కెసిఆర్ క్రీడా కిట్టును పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గత ప్రభుత్వాలు క్రీడాకారులను ఏ విధంగా ప్రోత్సహించలేదు. సరైన క్రీడాకారులకు ఆదుకోవడానికి క్రీడా ప్రాంగణం లేక ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా రంగానికి పెద్దపీట వేసిందన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గ్రామంలో ఒక క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతుంది. ప్రతి విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా నైపుణ్యం పొంది ఉండాలని క్రీడల వల్ల మనకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి మన జ్ఞానం పెరుగుతుంది. క్రీడల వల్ల ప్రభుత్వ రంగాలలో అవకాశాలు కూడా లభిస్తున్నాయని పేర్కొన్నారు. గతంలో గ్రామీణ స్థాయినుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని రకాల క్రీడాకారులకు కెసిఆర్ కప్పు అని క్రీడలను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా క్రీడాకారులకు క్రీడలకు సంబంధించి 31 రకాల క్రీడా పరికరాలను యువతకు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి విజయ్, కౌన్సిలర్లు నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, శ్రీను, నరహరిగౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నాగర్‌దొడ్డి వెంకట్‌రాములు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయిశ్యామ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణశెట్టి, సుధాకర్, జనార్ధన్‌రెడ్డి, రంజిత్, రిజ్వాన్, సీతారాములు, రామకృష్ణనాయుడు, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల గౌరవ అధ్యక్షుడు బిఎస్ ఆనంద్, స్టేడియం ఇంఛార్జి జితెందర్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల బృందం, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## హరీశ్‌రావు సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ నాయకులు..!!



భూత్పూర్ నుంచి కొత్తకోట హరీశ్‌రావు సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

**భూత్పూర్,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆహ్వానం మేరకు మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు.హరీశ్‌రావు పర్యటన విజయవంతం చేసేందకు,కొత్తకోటలో జరిగే బహిరంగ సభలో పాల్గొనేందుకు భూత్పూర్ పట్టణ,గ్రామీణ ప్రాంతాల నుంచి దాదాపుగా 32ఆర్టీసీ బస్సులలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,అభిమానులు పెద్దఎత్తున తరలి వెళ్లారు.భూత్పూర్ పట్టణ కేంద్రం నుంచి 3బస్సులలో తరలివెళ్లే బస్సులకు స్థానిక మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఛైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి,ముడా డైరెక్టర్లు మూస సాయిలు, సత్తూర్‌చంద్రశేఖర్‌గౌడ్‌తో పాటు నాయకులు బోరింగ్ నర్సింహులు,గడ్డం రాములు,గడ్డంప్రేమ్,సత్తూర్ అశోక్‌గౌడ్,గడ్డంయాదయ్య,సత్తూర్ తిరుపత య్యగౌడ్, గడ్డం బీమాస్వామి,గడ్డం మునుస్వామి, బజార్ పరుశురాం,బజార్ శ్రీశైలం,బడ్ల బాలస్వామి ఇతర కార్యకర్తలు,నాయకులు,ప్రజల బస్సులను స్థానిక మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో మూడుబస్సులలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.పట్టణంలోని అమిస్తాపూర్ నుంచి నాయకులు మూస బాలస్వామి, అజ్జు, శివరాజ్,వెంకటేష్‌తో సాటు ఇతర కార్యకర్తఉల,ప్రజలు భారీ సంఖ్యలో కొత్తకోటలో జరిగే మంత్రి హరీశ్‌రావు సభకు తరలివెళ్లారు.ఇదే విధంగా మండలంలోని భట్టుపల్లి ఏవీఆర్ కాలనీకి చెందిన సర్పంచి అంజనేఉలు నాయక్,నాయకులు దశరథ్,తారు,జైపాల్,పాండుతో పాలు ఇతర నాయకులు పలువురు కార్యకర్తలు,నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

## ఎమ్మెల్యేను కలసిన పాతపాలెం మైనార్టీ నాయకులు



**గద్వాల ప్రతినిధి,అక్టోబరు 04 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని పాతపాలెం గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిపి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటన్నగౌడ్, ఆంజనేయులు, కృష్ణ, నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వింత గొర్రెపిల్ల జననం..



**గండీడ్,అక్టోబరు 04 ప్రభాతవార్త :** గండీడ్ మండల పరిధిలోని అంచన్‌పల్లి గ్రామంలో బుధవారం ఎనిమిదికాళ్లు, మూడు చెవులు, ఒక తలతో గొర్రెపిల్ల జన్మించి చనిపోవడం జరిగింది. అంచన్‌పల్లి గ్రామానికి చెందిన మజికె రాములు అనే గొర్రెల కాపరి గొర్రెలను పెంచుకుని జీవనం కొనసాగిస్తున్నారు. గొర్రెల మందలో ఓ గొర్రె వింత గొర్రెపిల్లకు జన్మనిచ్చింది. జన్మించిన కాసేపటికి గొర్రెపిల్ల చనిపోయిందని యజమాని తెలిపారు. ఎనిమిది కాళ్లతో వింత గొర్రెపిల్ల జన్మించ డంతో స్థానికులు ఆశ్చర్యంగా చూశారు. ఈ ఘటనపై పశువైద్యా ధికారి రాంప్రసాద్‌ను సంప్రదించగా జన్యులోపంతో ఇలాంటి ఘటనలు అరుదుగా జరుగుతాయని తెలిపారు.

## పనిచేసే వారికి పట్టం కట్టండి..

**మొదటి పేజీ తరువాయి భాగం...**

అభివృద్ధి చెందలేదన్నారు. కానీ తెరాస ప్రభుత్వం ఏర్పడిన 10 సంవత్సరాలలోనే తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఎదిగిందన్నారు.కార్యక్రమంలో ఎంపిపి సుదర్శన్, జడ్పీటిసి శశిరేఖాబాలు, పిఎసిఎస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి,సర్పంచ్‌లు రాధిక వెంకట్‌రెడ్డి, ప్రతాప రెడ్డి, జైపాల్‌రెడ్డి, మంగమ్మ, శ్రీనివాసులు, జిల్లా నాయకులు సుధాబాల్‌రెడ్డి, సత్యంగుప్తా, నవీన్‌చారి, శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు,తహసిల్దార్ రాజునాయక్, ఎంపిడిఓ సాయిలక్ష్మి, ఆర్ఐ రామాంజనేయులు పాల్గొన్నారు.

## పాలమూరులోని ప్రతి గుంట భూమికి సాగునీరు..!

**మొదటి పేజీ తరువాయి భాగం...**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

ఏర్పడ్డాక దేవరకద్ర నియోజకవర్గానికి అడిగినన్ని నిధులు ఇవ్వడం జరిగిందని అందుకే నియోజకవర్గంలో ఇంత అభివృద్ధి సాధ్యమైంది అన్నారు.ప్రతి గ్రామానికి బి.టి.రోడ్లు, రెండు మున్సిపాలిటీలు చేసుకొని ఒక్కో మున్సిపాలికీకి 40 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు.రూ.250 కోట్ల వ్యయంతో రెండు వాగులపై చెక్ డ్యాములు నిర్మించుకొని 98 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు.పాలమూరు రంగారెడ్డి కెనాల్ పూర్తిఅయితే మరో 60వేల ఎకరాలకు సాగునీరు వస్తుందన్నారు.తన నియోజకవర్గానికి అడిగినన్ని నిధులు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి,మంత్రి హరీష్ రావు కు ధన్యవాదాలు తెలిపారు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులను రాజు చేసిన నాయకుడు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అని కొనియాడ్డారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు.అనంతరం మంత్రి చేతుల మీదుగా స్పోర్ట్స్ కిట్,లబ్దిదారులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.టీ.ఎస్.యం.ఐ.డి.సి ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,అదనపు కలెక్టర్ యస్.తిరుపతి రావు,మహబూబ్‌నగర్ జడ్పి ఛైర్మన్ స్వర్ణ సుధాకర్,స్పోర్ట్స్ మాజీ ఛైర్మన్ వెంకటేశ్వర రెడ్డి,వేర్ హౌజ్ కార్పొరేషన్ ఛైర్మన్ రజనీ,జడ్పిటిసిలు,ఎంపిపి లు ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్లు బిక్షాటన..!



మధ్యాహ్న భోజన కార్మికులు భిక్షాటన చేస్తున్న దృశ్యం



మండల కేంద్రంలో బిక్షాటన చేస్తున్న ఆశ వర్కర్లు



ఆశా వర్కర్ల బిక్షాటన



బిక్షాటన చేస్తున్న ఆశా వర్కర్లు

**నారాయణపేట ప్రతినిధి (మాగనూరు), అక్టోబరు 04 ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 9రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం మాగనూరు మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు బిక్షాటన చేశారు. అసెంబ్లీలో వేతనాలు పెంచుతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించి 17 నెలలు అయినప్పటికి విడుదల చేయకపోవడం పెండింగ్ బిల్లు గత తొమ్మిది నెలలుగా పెండింగ్‌లో ఉండడం మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల్లో కూరుకుపోయారని సిఐటియు జిల్లా కో కన్వీనర్ పుంజనూరు ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు మాగనూరు మండల అధ్యక్షురాలు ప్రమీల శంకరమ్మ,ఉమా,సారా లక్ష్మిదేవమ్మ, కృష్ణ, మండల అధ్యక్షురాలు గంగమ్మ,బాబు మైముదా, పార్వతమ్మ, పద్మ పాల్గొన్నారు.

**లింగాల,అక్టోబరు 04 ప్రభాతవార్త :** తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. మండల కేంద్రంలో కొనసాగుతున్న సమ్మె బుధవారం 9వ రోజుకు చేరుకుంది.సమ్మెలో భాగంగా ఆశా వర్కర్లు మార్కెట్‌లో ఉన్న దుకాణాల్లో తిరిగి బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తామంతా రోగుల సర్వే చేయడం, బిపి, షుగర్, థైరాయిడ్ రోగులకు ఎప్పటికి అప్పుడు మందులు సరఫరా చేస్తున్నామన్నారు.ఉదయం9 గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు సబ్ సెంటర్,పిహెచ్‌సీలలో పనిచేయాలని చెబుతున్నారని కేవలం 9750 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. పనిభారంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ భిక్షాటన చేసి నిరసన తెలిపారు. వివిధ గ్రామాల ఆశవర్కర్లు పాల్గొన్నారు.

**ఉండవెల్లి,అక్టోబరు 04 ప్రభాతవార్త :** ఆశా వర్కర్లకు పారితోషికాలను రూ.18వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని బుధవారం ఉండవెల్లి మండల కేంద్రంలో ఆశా వర్కర్ల భిక్షాటన చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలు మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన ట్రైనింగులు పొందారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం,ఆన్‌లైన్ పనిచేయడం, బిపి, షుగర్స్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు.తగినజాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు.వీటితోపాటు గర్భిణీ స్త్రీలకు,బాలింతలు,చిన్నపిల్లలకు ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు రాజమ్మ, అమ్ములమ్మ, మదనమ్మ, బీసమ్మ, శారద, పుష్పావతి, వెంకటేశ్వరమ్మ, వరల క్ష్మి, భాగ్యమ్మ, జ్యోతి, పద్మావతి పాల్గొన్నారు.

**కోయిల్‌కొండ,అక్టోబరు 04 ప్రభాతవార్త :** ఆశా వర్కర్ల సమస్యల సాధన కోసం ఉద్యమిద్దామని మండల ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు రామేశ్వరి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని తహసిల్దార్ కార్యాలయం ముందు గల అంబేద్కర్ విగ్రహం ముందు నిరవధిక సమ్మె నిర్వహిస్తూ అక్కడి నుండి ఆశా వర్కర్లంతా స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో బిక్షాటన చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు రామేశ్వరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సేవలు చేస్తున్న మమ్మల్ని ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. ఆశా వర్కర్‌లందరికి ఖచ్చితమైన వేతనం 18 వేలు ఇవ్వాలని,ఆశవర్కర్ లందరికి ఎఎన్ఎం, జిఎన్ఎం పోస్టులలో ప్రమోషన్ సౌకర్యం కల్పించి వెయిటేజీ మార్కులు నిర్ణయం చేయాలన్నారు.గ్రామీణప్రాంతాలలో ఉదయం నుంచి సాయంత్రం దాకా ప్రజలందరికి అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆశావర్కర్ల సంఘం మండల మహిళా నేతలు రాజేశ్వరి, మంజుల, చంద్రకళ, పుష్పలత,రమాదేవి,గౌతమి పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డకు పెద్దన్నలా సీఎం కేసీఆర్..

- పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట
- ప్రతి ఆడబిడ్డ మోములో చిరునవ్వు చూడాలన్నదే సీఎం కేసీఆర్ అకాంక్ష
- దసరా కానుకగా బతుకమ్మ చీరలు
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, అక్టోబర్4 ప్రభాతవార్త:** గత ఉమ్మడి పాలనలో అనాధరణకు గురైన తెలంగాణ ప్రభుత్వం... సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దిగ్విజయంగా ఇంటింటికి కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. పేదింటి ఆడబిడ్డకు పెద్దన్నలా సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని, పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వంపెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ఆడబిడ్డ మోములో చిరునవ్వు చూడాలన్నదే సీఎం కేసీఆర్ అకాంక్ష అని ఆయన కొనియాడారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయిగార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు దసరా కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరలను ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు కలిగి 18 ఏండ్లు నిండిన యువతులకు, మహిళలకు బతుకమ్మ చీరలు అందిస్తున్నట్లు తెలిపారు. 287 రకాల డిజైన్లతో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సమైక్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

పాలకులు బతుకమ్మ గొప్పతనాన్ని విస్మరించారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ గొప్పతనాన్ని ప్రపంచదేశాలు సైతం గుర్తించి కీర్తిస్తున్నాయన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందని, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలను ప్రవేశ పెట్టి పేదింటి ఆడబిడ్డల ఆత్మ గౌరవాన్ని కాపాడుతున్నారన్నారు. ఆడ పిల్లల వివాహాలు చేయలేక ఆత్మహత్యలే శరణ్యమంటున్న తల్లిదండ్రులకు వెన్నంటి ఉండి నేనున్నాననే భరోసాను కల్పించి పెద్దన్నగా ఆ కుటుంబానికి ఆసరాగా ఉంటూ రూ.1 లక్షను కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా అందించి వారికి బాసటగా నిలుస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలోని 90మంది లబ్ధిదారులకు రూ.45 లక్షలువిలువ చేసే సీఎం సహాయనిధి చెక్కులను లబ్దిదారుకు ఎమ్మెల్యే అందించారు. యువతను ప్రొత్సాహించేందుకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కు రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బైకాని శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

## ఎమ్మార్పీఎస్ గోడపత్రిక విడుదల



ఎమ్మార్పీఎస్ గోడపత్రిక విడుదల చేస్తున్న మీసాల నాగరాజు,పరుశురాం

**వీపనగండ్ల, అక్టోబర్ 4,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల విగ్రహాల ముందు మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర వాల్ పోస్టర్లనుఎమ్మార్పీఎస్.వనపర్తి జిల్లాకో కన్వీనర్ మీసాల నాగరాజు,ఎమ్మెస్ ఎఫ్.వనపర్తి జిల్లా అధ్యక్షుడు పశురాం ఎమ్మార్పీఎస్ మండల నాయకులతో కలిసి గోడ పోస్టర్ అధ్యక్షుడు పరుశురాం ఎమ్మార్పీఎస్ మండల నాయకులతో కలిసి గోడ పోస్టర్ విడుదల చేశారు.అలాగే ఈ నెల 7వ తేదీన అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు జరిగే మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర విజయ విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కదలిరావాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ మీసాల నాగరాజు మాట్లాడుతూ,ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ బిల్లు శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టకపోతే మాదిగలు అందరూ ఏకమై తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని,మ్మార్పిఎస్ నాయకులు ఎంఎస్పి నాయకులు ఎమ్మెస్ ఎఫ్ నాయకులు,అన్నారు.ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల అధ్యక్షుడు గడ్డమీద రాజు,గడ్డ మీద రాముడు,దయ్యపు కృష్ణ,ప్రవీణ్,కత్తి నరసింహ,అభిషేక్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలి

- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి



**బాలానగర్, అక్టోబరు 4 ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేసే ప్రభుత్వానికి, పనిచేసే నాయకులకు ప్రజలు అండగా ఉండాల్సిన అవసరం ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలోని వైస్ ఎంపిపి వెంకటాచారి కార్యాలయ ఆవరణలో కేతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ రామిరెడ్డితో పాటు దాదాపు 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఎలాంటి పనులు చేయలేదని,తమ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బిటి రోడ్లు నిర్మాణం, మిషన్ భగీరథ కింద ఇంటంటికి నల్లా కనెక్షన్, మిషన్ కాకతీయ కింద చెరువుల నిర్మాణం, వృద్ధుల సంక్షేమానికి పెన్షన్లు, ఒంటరి మహిళలకు పెన్షన్లు,విద్యార్థులకు గురుకుల పాఠశాల ఏర్పాట్లు, దళితబంధు, యువజనులకు వివిధ పథకాల కింద ఆర్థిక సహకారం తదితర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయం ప్రజలు గుర్తించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలియజేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటాచారి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, నాయకులు లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

## పాఠశాలలో మన ఊరు మనబడి పథకం పనులు పూర్తి కావాలి

- 6న విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు చర్యలు చేపట్టాలి
- జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చౌహాన్

**ఇటిక్యాల, అక్టోబరు4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలో ప్రాథమికోన్నత పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మనబడి పథకం పనులు పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని అలాగే తెలంగాణ ప్రభుత్వం 6వ తేదీ శుక్రవారం పాఠశాలలోని విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు పథకం ప్రారంభిస్తుందని అందుకు తగ్గ ఏర్పాట్లను సంబంధిత అధికారులు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ఆదేశించారు.బుధవారం మండలపరిధిలోని ధర్మవరం గ్రామఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న మనఊరు మనబడి పథకం పనులను జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ జిల్లా విద్యాధికారి సిరాజుద్దీన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మన ఊరు మన బడికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించడం జరిగింది. అలాగే కిచెన్ షెడ్, త్రాగునీటి పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ఈనెల 6వ తేదీ నుంచి పాఠశాలలో ప్రారంభమయ్యే అల్పాహార కార్యక్రమంపై సూచనలు చేశారు. అంతేకాక వంటగదిని పరిశీలించి విద్యార్థులకు వండిపెట్టే మధ్యాహ్న భోజన బియ్యాన్ని కూడా పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సిరాజుద్దీన్, ఎంపిడిఓ రాఘవ, ఎంపిఓ భాస్కర్, ఎంఈఓ రాజు, పంచాయతీ రాజ్ ఏఈ పాండురంగ, పంచాయతీ కార్యదర్శి అనిష్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిబాబా పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



మృతి చెందిన గుంటి వెంకటయ్య

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్4 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా మండల పరిధిలోని శ్రీపురం గ్రామానికి చెందిన గుంటి వెంకటయ్య(50) తన పశువులను చెరువులో కడుగుతుండగా లోతైన గుంతలు ఉండటం వల్ల ప్రమాదవశాత్తు మంగళవారం సాయంత్రం గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా జనరల ఆసుపత్రికి తరలించినట్లు ఫైర్ అధికారి కృష్ణమూర్తి తెలిపారు. సంఘటన స్థలంలో ఫైర్‌సిబ్బంది రాఘవేందర్, ఎండీ.ఖాజా,జగన్మోహన్, శంకర్ ఉన్నారు.

## వనపర్తిని విద్యాపర్తిగా చేసిన మంత్రి నిరంజన్‌రెడ్డి

డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డేలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



**వనపర్తి క్రైం, అక్టోబర్4, ప్రభాతవార్త:** వనపర్తిని విద్యాపర్తిగా తీర్చిదిద్దిన ఘనత మంత్రి నిరంజన్ రెడ్డిదని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిట శ్రీధర్ అన్నారు.వనపర్తి బాలుర డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరచారని తెలిపారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థను బలోపేతం చేసి విద్యాపర్తిగా తీర్చిదిద్దిన ఘనత మంత్రి నిరంజన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. మెడికల్, ఇంజనీర్, మత్స్య,అగ్రికల్చర్ కళాశాలను ఏర్పాటుకు ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్ద పీట వేస్తూ అన్ని వసతులను కల్పిస్తుందన్నారు.అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,కౌన్సిలర్ రహీం,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నిరంజన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**వనపర్తి క్రైం, అక్టోబర్4,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి.మంత్రి క్యాంపు కార్యాలయం అభిమానులు,కార్యకర్తలతో నిండిపోయింది.తిరుపతి నుండి వచ్చిన వేద పండితులు మంత్రి దంపతులను ఆశీర్వదించారు.మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారం భించారు.రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన 55 మందికి మంత్రి సతీమణి వాసంతమ్మ,నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డిలు ప్రశం సాపత్రాలు,35 మంది విద్యార్థినులకు పరీక్షల ప్యాడ్ లు అందజేశారు.అభిమానులు చింతల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జన్మదినం సందర్భంగా సింగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరపున వనపర్తి మండలానికి చెందిన బిచ్చాలి, సాలమ్మ,దేవమ్మ,శ్రీరంగాపూర్ మండలానికి చెందిన సాధిక్‌లకు మంత్రి త్రిచక్ర వాహనాలను అందించారు.మంత్రి క్యాంపు కార్యాలయంలో ఉదయం పార్టీ కార్యకర్త ఎల్ రెడ్డి రూపందించిన జన్మదిన ప్రత్యేక గీతాన్ని



రక్తదాన దాతలకు ధ్రువ పత్రాలను అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

మంత్రి ఆవిష్కరించారు.చిట్యాల అనాధాశ్రమంలో 70 మంది పిల్లలకు అభిమానులు భోజనం సౌకర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు,నాయకులు,కార్యకర్తలు,అభిమారులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం



బీరప్ప కామరావతి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్04 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని కంటోనిపల్లి రహదారి ప్రక్కన నిర్మిస్తున్న బీరప్ప కామరావతిదేవాలయ నిర్మాణానికి సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ రూ.1.20లక్షల విరాళాన్ని బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతగా నిర్మించి త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు.కార్యక్రమంలో చంద్రమోహన్‌రెడ్డి, పుల్లయ్య,ఎర్ర శ్రీను,కుర్మ సంఘంఅధ్యక్షులు నంబువెంకటయ్య,నెంట జంగయ్య,రామకృష్ణ,బీరయ్య, సుదకృష్ణ, జంగయ్య, భాస్కర్ ఉన్నారు.

## మండలానికి 12,722 బతుకమ్మ చీరలు

**ఇటిక్యాల, అక్టోబరు4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని 29 గ్రామ పంచాయతీలకు 12,722 బతుకమ్మ చీరలను 70 శాతం ప్రభుత్వం పంపిణీ చేసిందని ఎంపిడిఓ రాఘవ తెలిపారు. గ్రామాల వారిగా రేషన్ కార్డుల ప్రకారం వచ్చిన బతుకమ్మ చీరలను పంచాయతీ కార్యదర్శి ద్వారా పంపిణీ చేసినట్లు జిల్లాఉన్నతాధికారులు, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామాల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తామని ఎంపిడిఓ రాఘవ తెలిపారు.

## శరన్నవరాత్రోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



**కల్వకుర్తి, అక్టోబర్4 ప్రభాతవార్త:** శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దసరా నవరాత్రోవాలకుసంబంధించి కరపత్రాలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15నుంచి శరన్నవరాత్రోవాలు ప్రారంభమై 25వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. ప్రతి రోజు వివిధ అలంకరణాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది అశోక్, ప్రధాన కార్యదర్శులు బాదం రగు, బాదం రాము, కోశాధికారులు శివ్వ శ్రీనివాస్, అర్థం కోటేశ్వర్, ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, నాయకులు గంపశ్రీనివాస్,కందిప్రవీణ్, కొండూర్‌కృష్ణయ్య, శ్రీనివాసులు, రాంమోహన్, విజయ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులయ్యే పార్టీలో చేరికలు

- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**వీపనగండ్ల, అక్టోబర్ 4,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల గోవర్ధనగిరి గ్రామంలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఎమ్మెల్యే ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని.పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం ఉంటుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు.అందరం కలిసి కట్టుగా బిఆర్ఎస్ పార్టీగెలుపు కోసం పనిచేద్దామని కొల్లాపూర్ ప్రాంత అభివృద్దే మన అందరి ధ్యేయం,లక్ష్యం అని అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే అన్నిరు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ 20 ఏళ్ల నుండి ఏ నాయకుడు చేయనంతగా మాగ్రామాన్ని ఎమ్మెల్యే అభివృద్ధి చేశారని సి.సి రోడ్లు,డ్రైనేజీలు నిర్మించి మా గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దారని అలాంటి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కి మా మద్దతు అని పార్టీలో చేరిన వారు ఈ సందర్భంగా తెలిపారు.గత నాయకుల పరిపాలనలె సి.ఎం.ఆర్.ఎఫ్,ఎల్ఓసిలు చెక్కులు అంటే కూడా ఎవరికీ తెలువదు అని, మీరు వచ్చాక ప్రతి పల్లెనా ప్రతి గడపకు అనారోగ్యంతో బాధపడుతూమీ వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరపున సహాయం అందించారని, మీరు ఎమ్మెల్యేగా ఉండడం వలన ఎంతో మంది తరపున సహాయం అందించా



ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన గోవర్ధనగిరి సర్పంచ్, వివిధ పార్టీల నాయకులు

రని,మీరు ఎమ్మెల్యేగా ఉండడం వలన ఎంతో మంది ప్రాణాలు కాపాడారు అని అన్నారు.తెలంగాణలో కేసీఆర్ కు ఎదురులేదు అని కొల్లా పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి తిరుగులేదు అని మిమ్మల్ని భారీ మెజార్టీతో మళ్ళీ అసెంబ్లీ పంపించే వరకు పార్టీ కోసం మీ కొనం ప్రజా ప్రతినిధులు అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు,పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్,సింగిల్ విండోచైర్మన్ రామన్‌గౌడ్,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు పార్టీ,కార్యకర్తలు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఇటిక్యాలలో ఆశా కార్యకర్తల భిక్షాటన



**ఇటిక్యాల, అక్టోబరు 04 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు గతపది రోజులుగా ఆశా కార్యకర్తలు తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని నిరసిస్తూ నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు.సమ్మెలో భాగంగా బుధవారం తహసిల్దార్ కార్యాలయం, ఎంఎ డిఓ కార్యాలయం, మహిళా సమాఖ్య కార్యాలయం, హోటళ్ల దగ్గర భిక్షాటన చేసి నిరసన తెలిపారు. అంతేకాక వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చేవారి నుండి బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నెలకు 18 వేల జీతం చెల్లించాలని, 5 లక్షల ప్రమాద భీమా, హెల్త్ కార్డులు తదితర డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు నాగేశ్వరమ్మ, మరియమ్మ, రాధా, కళావతి, సువార్తమ్మ, రాజేశ్వని, సలోని, రాణి పాల్గొన్నారు.

## ప్రజాధారణ కలిగిన నాయకులకు అసెంబ్లీ టికెట్ కేటాయించాలి

-కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని మాట్లాడుతూ కల్వకుర్తి అభివృద్ధి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డితోనే సాధ్యమని, బరిలో నిలువాల్సిందేనని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన వారికి, ప్రజాధారణ కలిగిన నాయకులకు, సర్వేల ఆధారంగానే టికెట్లు కేటాయించాలన్నారు. అధిష్ఠానం నిర్ణయం కోసం వేచి చూస్తానని, లేని పక్షంలో కార్యకర్తల అభిప్రాయం మేరకు కార్యచరణ ప్రకటిస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## హై మాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బీరం



**వీపనగండ్ల, అక్టోబర్4,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిప హై మాస్ట్ లైట్లను బుధవారం ప్రారంభించిన ఎమ్మె ల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.సి.ఎం. కేసీఆర్ గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నారని,పల్లెల సర్వతో ముఖాభివృద్దే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.గ్రామ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.గ్రామంలో వాడ వాడ పాదయాత్ర చేస్తూ రోడ్డు పై న వెళ్తున్న కూలీలను ఆప్యాయంగా పలకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,బిఆర్ఎస్ నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**ఇటిక్యాల, అక్టోబరు 04 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 33 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడపడుచులకు అండగా ఉంటూ పేదింటి మహిళలకు తోడుగా నిలిచి ఆదుకుంటూ కుటుంబానికి ఒక లక్ష 116 రూపాయలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు ప్రశాంత్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలన్ని బిఆర్ఎస్ నాయకులకేనా?!

గ్రామ సభలో అర్హులను ఎంపిక చేయాలంటూ నిరసన ధర్నా

**చిన్నచింతకుంట, అక్టోబరు4 ప్రభాతవార్త:** గ్రామ సభలోనే గృహలక్ష్మి, దళిత, బిసి, మైనార్టీ బంధుల లబ్దిదారుల ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం డిసిసి అధ్యక్షులు జిఎంఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల కమిటి ఆధ్వర్యంలో గ్రామసభలోనే ప్రభుత్వ పథకాలకు లబ్దిదారులు ఎంపిక చేయాలంటూ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో నిరసన ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు ఎస్.వెంకటేష్, నెల్లికొండి, సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులను ఎంపిక చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయకుండా తమ స్వార్థం కోసం అధికార పార్టీకి చెందిన కార్యకర్తలను ఎంపిక చేసి నిజమైన లబ్దిదారులను మోసం చేయమేనని విమర్శించారు. వేలలో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులలో అర్హులను ఎంపిక చేసి ఇండ్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ జాకీర్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్, ఉంద్యాల శేఖర్, శ్రీనివాస్‌గౌడ్, గుండన్న, ప్రతాప్, శేఖర్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు మేల్కొవాలి.. తెలంగాణ ద్రోహిని తరిమికొట్టాలి

- గ్రామాల్లో అభివృద్ధి శూన్యం...
- కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలోకి మాజీ ఎంపీటీసీ మల్లయ్య రాక

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్4 ప్రభాతవార్త:** రెండు పర్యాయాలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, రాబోవు ఎన్నికల్లో ప్రజలు మోసపోకుండా తెలంగాణ ద్రోహిని తరమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. తాడూర్ మండలం చర్ల ఇటిక్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ మల్లయ్యయాదవ్, చిన్నరెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలోకి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే పేదల సంక్షేమానికి ఇందిరమ్మ ఇండ్ల స్థలాలతో పాటు వ్యవసాయ భూమిని పంపిణీ చేయడం జరిగిందని, 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రకటించి హామీలన్నింటిని అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు



పార్టీలోకి చేరిన నాయకులతో కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

రూ.2500లు,రూ.500లకు సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణించే పథకాన్ని ప్రవేశ పెడుతామన్నారు. ప్రతి సంవత్సరం 15వేల రూ॥లు రైతులకు అందిస్తున్నామని, కౌలు రైతులకు కూడా 12వేల రూ॥లు చెల్లించడం జరుగుతుందన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లకు అదనపు గది నిర్మాణానికి రూ.3 లక్షల రూ॥లను, ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నీటిని అమలు చేస్తామన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన దళిత ముఖ్యమంత్రి వ్యవసాయ భూ పంపిణీ, రైతు రుణమాఫీ ఉచిత విద్య, ఇంటికో ఉద్యోగం హామీలను అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## శ్రీనివాసచారి కుటుంబాన్ని పరామర్శించిన బీరం విజయమ్మ

**చిన్నంబావి, అక్టోబరు 04 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తల్లిదండ్రుల పెద్దదగడ గ్రామానికి చెందిన వడ్ల శ్రీనివాసచారి (60) మృతుడి కుటుంబాన్ని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సతీమణి బీరం విజయమ్మ పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. మృతుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందడం జరిగింది.మృతుని కుటుంబ సభ్యులకు గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, పాండురంగయ్య 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే బిఆర్ఎస్ నాయకులు రంగినేని అభిలాష్‌రావు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీనివాస్‌చారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

